REGD. NO. 40A          విడిప్రతి 0-2-0          24-2-56 శుక్రవారం

# జమీన్‌రైతు

సంపుటి 28 ⁝ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁝ సంచిక 8

# స్టేట్‌కౌన్సిలుకు 'ఆంధ్రపత్రిక' స్థానే 'ఆంధ్రప్రభ'?

## పాత సభ్యులు రమణ, బలరామరెడ్డిగార్లతోపాటు నార్లగారి పేరు సూచన ?

## — ఆంధ్రరాజకీయాలమీద తెనుగుదినపత్రికల ప్రభావం! —

ఆంధ్ర-తెలంగాణాల ఏకీకరణకు జరిగిన కృషి శుభాంతంగా పరిణమించడం తెలుగు వారు సంతోషించ దగినవిషయం.

కాంగ్రెస్ అగ్రనాయకులు విశాలాంధ్రకు తెలంగాణా నాయకులను ఎట్టకేలకు అంగీకరింపజేశారు. అగ్రనాయకులకు రెండురాష్ట్రాల ఏకీకరణ విషయంలో ఒకస్థిరమైన అభిప్రాయముంటే, పట్టుదలవుంటే, తెలంగాణా నాయకులను అంగీకరింప జేయడం కష్టమేమీకాదని మేమిదివరలో వెలిబుచ్చాము. అగ్రనాయకుల లోనే ఒకరు వ్యతిరేకించడంతో ఇది యింత కాలం మెలికబడవలసి వచ్చినది.

అయితే మనందరం వూహించినట్లే, యీ ఏకీకరణ కొన్ని షరతులతో జరుగుచున్నది. రాయలసీమవారు శ్రీబాగ్ ప్యాక్టుతో కలిసి నట్టే, తెలంగాణా వారుకూడా చట్టరీత్యా లభ్యమయ్యే ప్రత్యేక హక్కులు, సౌకర్యాలతో ఆంధ్రలో చేరుతున్నారు. ఈ శ్రీబాగ్ ఒడంబడిక, తెలంగాణావారి షరతులుచూస్తే, కోస్తాలోవున్న ఏడుజిల్లాలవారి లాభంకోసం, ఏదో త్యాగంజేసి, బలవంతపు బ్రాహ్మణార్థంగా, ఏకమౌతున్నట్లున్నదిగాని, తెలుగు వారందరి సమష్టిక్షేమానికి, వికాసానికి చేరు

### ఆంధ్ర భావతరంగాలు

...తున్నట్లు కనపించదు. ఈ ప్రత్యేక దృష్టి మాత్రం ఆరోగ్యకరమైందిగాదు.

తెలంగాణావారు కోరిన, మన నాయకు లంగీకరించిన షరతులు—

వుండాలని, లేకుంటే ఆంధ్ర అనే పేరుతో వ్యవహరించాలనేది వారి అభిప్రాయమైనట్టు తెలుస్తున్నది. ఇదిఎంతో అభినందించదగిన విషయం. తెలంగాణా

# 'ఆంధ్ర' పేరుతోనే విశాలాంధ్ర

(1) రాజధాని, హైకోర్టు హైదరాబాదులో వుంటాయి.

(2) ఆ ప్రాంత అభివృద్ధి, విద్యాసౌకర్యాలు, వుద్యోగాలు మున్నగు విషయాలలో శ్రద్ధవహించుటకు తెలంగాణా ప్రాంతీయ కౌన్సిల్ ఏర్పరచబడుతుంది.

(3) అన్ని విషయాల్లో జనాభా నిష్పత్తి లెక్కన తీసుకోబడుతుంది. మంత్రివర్గంలో కూడా యీ నిష్పత్తిలోనే సభ్యులుంటారు.

ముఖ్యమైన మూడు షరతులు యివి. ఇవిగాక తెలుగువారికి అగౌరవమైన షరతుఒకటి తెలంగాణా నాయకులు ప్రతిపాదించారని, దానికి ఆంధ్రనాయకులు ఆక్షేపణ తెలియ జేయలేదని పత్రికల వార్తలు తెల్పుతున్నాయి. రెండు రాష్ట్రాల ఏకీకరణ తర్వాత, ఆ క్రొత్తరాష్ట్రానికి హైదరాబాద్ అనే నామకరణ ముండాలనేదే ఆ ప్రతిపాదన. అయితే దీనికి కాంగ్రెస్ అగ్రనాయకులు అంగీకరించలేదని, క్రొత్తరాష్ట్రాన్నికూడా ఆంధ్రరాష్ట్రమని పిలువడమే వారి అభిమతమని తెలుస్తుంది.

హైదరాబాద్ అనేపేరుతో విశాల రాష్ట్రాన్ని వాంఛించే బదులు, వున్న రాష్ట్రంలో తృప్తిపడడం గౌరవప్రదమని మా అభిప్రాయం. తెలుగువారు గర్వించదగిన చరిత్రగల 'ఆంధ్ర'శబ్దాన్నే పెట్టుకొనుటకు అవకాశం లేనప్పుడు, యీ విశాల రాష్ట్రమెందుకని మనస్సేమి వుద్దరిస్తుంది.

**అయితే ఢిల్లీవర్గాలనుండి వినబడడంలో తెలంగాణా తెలుగు నాయకులు హైదరాబాద్ అనేపేరు వుండాలని పట్టుబట్టడంలేదని, వుంటే తెలంగాణా అని**

నాయకులధోరణి, అగ్రనాయకుల వైఖరినిబట్టి, క్రొత్తరాష్ట్రంపేరు ఆంధ్ర అనే వుండగలదని మనం విశ్వసించవచ్చు.

ప్రకటన ఎప్పుడుజరిగినా, నిర్ణయంమాత్రం

ఆంధ్ర-తెలంగాణాల ఏకీకరణకు సుముఖంగా జరిగిపోయింది. పొట్టి శ్రీరాములుగారి ఆత్మత్యాగ ఫూర్తిఫలితం ఈనాటికి సిద్ధిస్తున్నదన్న మాట!

విశాలాంధ్ర ఏర్పడినా ఆంధ్రలో క్రొత్తగా ఎన్నికలు జరుగవట. తెలంగాణాలోమాత్రం జరుగవలసివున్నవి. కాని చివరవచ్చిన వార్తలనుబట్టి, అక్కడ కూడా ఎన్నికలు జరుగవని, ఆ శాసనసభ ఆయుస్సుకూడా పొడిగింపబడుతుందని తెలుస్తున్నది.

★

రాజ్యసభకు ఆంధ్రనుండి ఎన్నిక కావలసిన నలుగురు అభ్యర్థులను నిర్ణయించుటకు —[illegible] 7 పేజీలో

చందాలివ్వని పెద్దలు

వీరారెడ్డిపల్లె బాకీ

రూ. 9-15-0 లు

ఆర్యా !

మీ పత్రిక చందారాక నిలిపివేయబడ్డది. అప్పటివరకు నిలవ చందా రూ. 9–15–0 లు బాకీ వున్నది. అందుకు 8 కార్డులు వ్రాశాము, 3 వి. పి. లు పంపాము. జవాబులేదు. సర్వవ్యవహారములు తెలిసిన మీకే, పత్రిక తెప్పించుకున్నప్పుడు చందా కట్టవలెననే బాధ్యత తెలియకపోతే తక్కిన సామాన్యుల మాట చెప్పేదేమున్నది ?

యింతటనైనా తమ నిలవ చందా పంపి మీ బాధ్యతను నిర్వహించి సహాయపడ ప్రార్థిస్తున్నాము.

నెల్లూరు వెంకట్రామానాయుడు,
పత్రికాధికారి.

కవిరాజ్ యస్. యస్. సేన్‌గారి

కొన్ని ప్రసిద్ధౌషధములు

1. కస్తూరి కల్పరసాయనః
ఆగిపోయ్యే గుండెను, పడిపోతుండే నాడిని, ఉద్రేకపరచి హృదయమునకు బలమునుచేకూర్చి, భయంకర పరిస్థితులనుండి కాపాడగల శక్తివంతమైన ఔషధము. ఒక సీసా యెప్పుడూ చేతివుంచుకోతగినది.

2. అమృతవల్లి కషాయముః
చర్మవ్యాధులవల్లకాని లేక ఇతర కారణాలవల్లకాని రక్తముచెడిపోయినా, క్షీణించినా శుభ్రపరచి అభివృద్ధిచేయుటకు గొప్ప టానిక్కు.

3. బృహత్ అమృతవల్లి కషాయము;
విషమువలన నెత్తురు చెడినా, రసమందులవలనగాని లేక ఏ విధమైన పరుపులున్నా దీర్ఘవ్యాధులను నిర్మూలించి రక్తమును శుభ్రము చేయుటలో అన్నిటినీ మించినది,

4. ప్రమూదారిష్టః
గర్భిణులు, బాలింతలు మున్నగు సున్నితమైన ఆరోగ్యముగలిగిన స్త్రీలకు బలమునుచేకూర్చేందుకు ఎన్నో మూలికలతో తయారుచేయబడిన టానిక్కు.

5. దశమూలారిష్టః
నరముల పోటికి ఉత్తమ ఔషధము. నరముల బలహీనత, వ్యసనభావము, నిస్సత్తువ, నిరుత్సాహము, మెదడు అలసటను పోగొట్టును.

6. వాసకారిష్టః
జలుబుకు, సాసదాజలుబుకు, ఊపిరితిత్తులకు సంబంధించిన సూక్ష్మమైన అన్ని దెమ్మ వ్యాధులకు పేరెత్తినది.

కవిరాజ్ యస్. యస్. సేన్ అండ్ కంపెనీ లిమిటెడ్

18/1 & 19, లోయర్ చిత్పూర్‌రోడ్డు – కలకత్తా-1.

ఆంధ్రకుసోల్ డిస్ట్రిబ్యూటర్లు:- వి. ఆర్. గోపాల్ బ్రదర్సు, ట్రంకురోడ్డు. నెల్లూరు

## ఈవారంలో
# మన దేశం

ఈ వారంలో రెండు విషాదకరసంఘటనలు జరిగినవి—అఖిలభారత ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఆచార్య నరేంద్రదేవ్, పార్లమెంటు సభ్యుడు, ప్రముఖ శాస్త్రజ్ఞుడు డాక్టర్ మేఘనాథ్‌సాహా అస్తమించారు.

భారత ప్రజలు విచారసాగరములో మునిగియున్న సమయములో, ఓదార్పు అన్నట్లుగా, ఇరాక్ రాజదంపతులు మనదేశాన్ని పర్యటించడము ముదావహమైన విషయము—వారి రాక ఇండియా-ఇరాక్ల మైత్రిని సుదృఢ పరచగలదు.

గాఢాంధకారంలో ఆశారేఖగా కనుపించిన బహుభాషారాష్ట్ర సూచన, ప్రజల ప్రాతికూల్యంవల్ల, అమలుజరిగేట్లులేదు - అందుకు తమిళులు, బెంగాలీలు' దక్షిణప్రదేశ్' 'బీహార్-బెంగాల్ విలీనీకరణ'పట్ల జరుపుతున్న వ్యతిరేకాందోళనే నిదర్శనము.

సహనము విజ్ఞత ప్రదర్శించవలసిన ప్రతిపక్ష నాయకులు పార్లమెంటులో ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించడం సమంజసంగాలేదు.

### గోవా సమస్య

గోవా తదితర పోర్చుగీస్ స్థావరాలలోనికి తమసైన్యాలను, పోలీస్‌ను ప్రవేశించుటకు అనుమతియివ్వ నిరాకరిస్తున్నదని అంతర్జాతీయ న్యాయస్థానం (హేగ్ కోర్టు)లో పోర్చుగల్ ప్రభుత్వం ఫిర్యాదుచేయడం ఆశ్చర్యంకలిగించుటలేదు. ఒకవైపు న్యాయస్థానానెక్కుతూ, మరొకవైపు ఇండియాసరిహద్దులను అతిక్రమించి భారత ప్రజలపై దౌర్జన్యంజరపడం పోర్చుగల్ పాలకులదృష్టిలో న్యాయ విరుద్ధంగాలేకపోవడమన్నదే ఆశ్చర్యకరమైన విషయం. గత శుక్రవారం అలాంటిపోర్చుగల్

### ఇరాక్ రాజదంపతులు

భారతదేశాన్ని సందర్శించుతున్న ఇరాక్ రాజదంపతులకు మా స్వాగతం. ఇరాక్, ఇండియా దేశాల సంబంధ బాంధవ్యాలు పురాతనమైనవి. ఆర్యులజన్మస్థానమే ఇరాక్. మన సంస్కృతిపై పర్షియన్ ప్రభావం ఎంతోవుంది. చరిత్ర, జీవనరంగాల్లో రెండు దేశాలకు అనేక పోలికలున్నాయి. ఇటీవల ఇరాక్ ప్రపంచరాజకీయాల్లో గణనకెక్కిన రాజ్యం. బ్రిటన్‌తో తమకువచ్చిన పెట్రోలం నూనెగనులతగాదా పరిష్కారమైన తర్వాత ఇరాక్ రాజకీయ సుస్థిరత చెందినదని భావిం

# ఆచార్య నరేంద్రదేవ్ మృతి

దౌర్జన్యాలగురించియే భారత ప్రధాని లోక్ సభలో ప్రస్తావించారు. గోవానుండి ఒక గోవనును ఇండియా సరిహద్దులనుదాటి తరిమి రైఫిళ్ళతో మెషీన్‌తుపాకులతో కాల్చిచంపి, అతని మృతకళేబరాన్ని గోవాలోనికి లాగుకొని పోవడం, మరొకనాటిరాత్రి పోర్చుగల్ సాయుధపోలీసులు మన సరిహద్దులను అతిక్రమించగా మనసరిహద్దు రక్షకభటులు వారిని త్రిప్పికొట్టడం వంటిసంఘటనలు జరుగుతునే వున్నాయి. మన సరిహద్దులలో శత్రుదేశం యుద్ధపరికరాలను సైన్యాలను సమీకరించడం ప్రమాదకరమైన విషయంకదా! ఇది దేశభద్ర

చడం జరిగింది. కాని తటస్థవిధానాన్ని వదలి రష్యాకు వ్యతిరేకంగా ఇరాక్ బాగ్దాద్ సైనిక సంధిలో చేరడం విచారకరమైనవిషయం. నేటి ఇరాక్ రాజు తండ్రి రేజాషాపహ్లావి నవఇరాక్ సంస్థాపకుడు. ఫ్యూడల్ వ్యవస్థను నిర్మూలించి, దేశాన్ని పారిశ్రామికం చేయడానికి ఆయన ఎక్కువకృషిచేశాడు. తండ్రిఅంతటి వాడే కొడుకుకూడా. ఇరాక్ రాజు తూర్పునాటిరాజైనా పశ్చిమరాజ్యాల ఆశయాలు గలవ్యక్తి. వారి రాజ్యవైభవం 'అరేబియన్ నైట్స్'ను పోలివుంటుంది. తనతండ్రి సంపాదించిన భాగ్యంలో రు. 40 కోట్ల ద్రవ్యాన్ని

# ద్విభాషారాష్ట్రాలకువ్యతిరేకత

తకుహానికరం. గోవాసమస్యా పరిష్కారంలో ఇండియా శాంతిపూర్వక దృక్పథాన్ని మన బలహీనతగా పోర్చుగల్ భావిస్తున్నందువలనే, అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధంగా, పోర్చుగల్ దౌర్జన్యాలకొడిగట్టుతున్నది. మన దేశసరిహద్దులను అతిక్రమించడాన్ని సహించమని, అవసరమైతే అందుకుఇండియా తనసైనికదళాన్ని వుపయోగించవలసివస్తుందని ప్రధానినెహ్రూ గోవాఅధికారులకు హెచ్చరికచేయడం సముచితంగావుంది. కాని అగ్రరాజ్యాల అండజూచుకొన్న పోర్చుగల్ కు నెహ్రూజీ హెచ్చరికను పాటించి ప్రవర్తించగల విజ్ఞతయున్నట్లు కనుపించదు.

తనప్రజలకు దానంచేశాడని ప్రతీతి. ఆయనకు పుట్‌బాలన్నా, కవిత్వమన్నా, కారులన్నా పిచ్చి. తన విమానాన్ని తనేతోలుతాడు. టెన్నిస్ ఆటగాడుగూడా. ఆయనకు ఏడు రాజనగరులుగలవు. ఇక పర్షియారాణిని, సౌందర్యంలో మోహిని యనవలసిందే. ఆమెకు నగలన్నా ఖరీదైన దుస్తులన్నా మిక్కిలిప్రీతి. ఆమె వివాహంలోనూ రజతంతో తయారైన ఆరువేల వజ్రాలు, యిరవైవేల తెల్ల ఈకలు గల గౌనుసుధరించిందంటే ఆమె ఎంత సౌందర్యపోషకురాలో అర్థమౌతుంది. ఇరాక్ యువరాజ దంపతుల భారతపర్యటన, ఇండియా - ఇరాక్‌ల మైత్రికి సుస్థిరపునాది వేయగలదనే ఆశించవచ్చు.

—తరువాయి 9 పేజీలో

## కాంగ్రెస్‌వాది, హరిజన నాయకుడు
# శాసనసభ్యుడు కమతం షణ్ముగంగారి అస్తమయం




కాంగ్రెస్‌వాది, హరిజన నాయకుడు, వెంకటగిరి నియోజకవర్గ హరిజన శాసనసభ్యుడు కమతం షణ్ముగంగారు పక్షవాతంతో బాధపడుతూ, నెల్లూరు పెద్దాస్పత్రిలో చికిత్సపొందుతూ, 16 తేది రాత్రి 3 గంటలకు హృదయచలనం ఆగిపోయి, మరణించారని తెల్పుటకు చింతిస్తున్నాము. హాస్పటల్‌లో వారివద్ద ఆయనభార్యా, బావమరది వుంటున్నారు. షణ్ముఖంగారు పడకమీదనే చనిపోయారని, ఆ కుటుంబీకులెవ్వరూ చూడలేదని, చనిపోయిన పర్యాత కనుగొన్నారని తెలుస్తున్నది.

వారి భౌతికదేహం 17 తేది కారులో వెంకటగిరికి తీసుకపోబడి, అక్కడ సాయంకాలం అంత్యక్రియలు జరిగినవి.

షణ్ముగంగారు నవంబరులో శాసనసభ సమావేశాలకు కర్నూలుకు పోయివుండగా, అక్కడనే పక్షవాతం తగులడం, అక్కడ కొంతకాలం చికిత్సపొంది, తర్వాత వెంకటగిరికి తీసుకరాబడి, అక్కడగూడా గుణం కనుపించనందున, పంచెవరెడ్డి ప్రభృతుల సలహాపై నెల్లూరు పెద్దాస్పత్రిలో చేర్పించి, యిక్కడ అందుబాటులోవున్న వైద్యసౌకర్యాన్ని పొందుతుంటిరి. కాని ఏమాత్రం గుణం కనుపించకపోగా, ఆయుర్వేద చికిత్సపొందుటకు మద్రాసుకు పోవాలనే ప్రయత్నంలో వున్నసమయంలో, 16 తేది రాత్రి హఠాత్తుగా కన్నుమూయడం జరిగింది.

షణ్ముగంగారు సజ్జనులు, నిరాడంబరులు, వినయవర్తనులు, రాజకీయాలలో నీతిగా, నిజాయితీగా వుండినవ్యక్తి. రెండు దశా

—తరువాయి 12వ పేజీలో



ప్రతి కుటుంబము రోజుకు
ఒక అణా అదనంగా
నిల్వచేయాలి. . . .

ప్రతి భారతీయ కుటుంబము రోజుకు అత్యవసనము ఒక అణా నిల్వ చేయడానికి నిశ్చయించుకుంటే మాసానికి చిన్న నిల్వల మొత్తము 13.5 కోట్ల రూపాయలు అగును. పాలుకు 162 కోట్లు రూపాయలు అవుతుంది. లక్షలాది ప్రజల చిన్న నిల్వల మొత్తములు దేశంలో దుర్భిక్షానికి మహదాశయములతో కూడిన అభివృద్ధి ప్రణాళికలకు కూడ ఉపకరిస్తుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, నేషనల్ ప్లాన్ సర్టిఫికెట్లు రూ. 5 ల చిన్న మొత్తమునకు కూడా కొనవచ్చునని జ్ఞాపక ముంచుకోండి.

భారతీయ ప్రభుత్వపు
స్వల్ప
ఆదాయాల
విధానంలో
పెట్టుబడి పెట్టండి

12-సంవత్సర
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు
10-సంవత్సర
ట్రెజరీ సేవింగ్స్ డిపాజిట్ సర్టిఫికేట్లు
10-సంవత్సర
నేషనల్ ప్లాన్ సర్టిఫికేట్లు
15-సంవత్సర
అన్యుఇటీ సర్టిఫికేట్లు
పోస్టు ఆఫీసు సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లు.

ఇతర వివరములకు, ఈ పథకాలను గురించిన వివరములకు— నేషనల్ సేవింగ్స్ కమిషనర్, సిమ్లా, లేక మీ రాష్ట్రంలోని రీజనల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసరుకు వ్రాయండి.

# నెల్లూరు నలుచెఱుగుల్లో

విమర్శకుడు

## వాకాటి వీరారెడ్డి సత్రం

[illegible]

## సర్‌చార్జి విమాంస

[illegible]

## వేగూరు చావు

[illegible]

## వేణుగోపాలుండి చబ్బు ముట్టలేదా?

[illegible]

## రెండు కొత్త జాతీయ విస్తరణ కేంద్రాలు

[illegible]

## 15 పందల గడియారం అంతర్ధానం

[illegible]

## మెనెజరు కావలెను

[illegible]


### కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయం

నెల్లూరు.

శ్రీ నూకలపాటి వెంకురెడ్డి గారు రు 1000 లు

ఇందుపూరు

కోవూరు తాలూకా.

[illegible]

ఒక సౌటరీమణి రు 116 లు

[illegible]

— పొణకా కనకమ్మ

అధ్యక్షురాలు.



### 'జమీన్‌రైతు' ఉగాదిసంచిక

12—4—56 తేది తెనుగు ఉగాదినాడు 'జమీన్‌రైతు' ప్రత్యేక సంచిక పుస్తక రూపంలో వెలువడుతుంది

- ప్రముఖుల వ్యాసాలు
- త్రివర్ణ ముఖపత్రము
- ఇతర చిత్రాలతో

ఆకర్షణీయంగా వుంటుంది.

మీ వ్యాపారాభివృద్ధికి యీ సంచిక తక్కువ సాధనం

ప్రకటనరేట్లకు, యితర వివరాలకు వెంటనే వ్రాయండి.

— మేనేజరు —

జమీన్‌రైతు - నెల్లూరు


## సేల్సుటాక్సు దగా పట్టుకొనుట

[illegible]

## నరసింహస్వామికి రజత కవచ ప్రతిష్ట

[illegible]

## అవి - ఇవి

[illegible]

## నెల్లూరు బజారు

[illegible]

## ఆంధ్రభావతరంగాలు

(మొదటిపేజీ తరువాయి)

[illegible]


### కోడూరు బాలిరెడ్డి ఆసుపత్రి

పొట్లపూడి

[illegible]

— బాలయ్య కమిటి



### పెండ్లిండ్లకు - ఉగాదికి

★ ★ ★ ★

బెనారస్ జార్జిటు చీరెలు - బెనారస్ సిల్కు చీరెలు

బెనారస్ కాటన్ టిష్యూచీరెలు - కుర్‌తాళం జరీచీరెలు

మైసూరు జార్జిటు చీరెలు - షిఫాన్‌చీరెలు - క్రేఫ్‌చీరెలు

ధర్మవరం చీరెలు - గద్వాల్ చీరలు వచ్చియున్నవి.

ఫ్రెంచి షిఫాన్ యంబ్రాయిడ్ చీరెలు - కాశ్మీర్ సిల్కుచీరెలు

ప్యారిస్‌క్రేప్ - కాశ్మీర్‌సిల్కు - చైనాసిల్కు షర్టింగ్సు-సూటింగ్సు

ఇంకా! ఇంకా!! ఇంకా!!!

యెన్నో రకాలు మావద్ద సరసమైన ధరలకు

క్రొత్త సరుకులు దొరుకును.

ఫుల్‌వాయిల్ ప్రింటు చీర రూ. 15-8-0 లు మాత్రమే

ఒకసారి వచ్చిచూచిన విశాకే తెలియగలదు

★ ★ ★ ★

క్లాత్ ప్యాలస్

ట్రంకురోడ్డు — నెల్లూరు

ప్రొప్రైటర్లు

వన్నెరు నరసింహులు - వేను ఆంజనేయులు.



### పెండ్లిపిలుపు

★ ★ ★ ★

రేపటి మీ యింటి శుభకార్యానికి యీ దినమే దిగిన మా నూతన వస్త్రాలతో సభాసదుల నలంకరించుడి.

- పట్టురకాలు
- నేతరకాలు
- బెంగుళూరు
- బెనారసు
- సేలం
- కోయంబత్తూరు
- మధుర
- వెంకటగిరి

నవ్య నవ్యాల రంగులతో సరికొత్త డిజైన్లతో దిగినవి

ఆలస్యమెందుకు!

రండి!

★ ★ ★

లక్ష్మీ స్టోర్సు

చిన్నబజారు — నెల్లూరు



### నెల్లూరు కో-ఆపరేటివు అర్బన్ బ్యాంకు లిమిటెడ్ No. 2319.

[illegible]


## 'శ్రీశైల శిఖరందృష్ట్వా పునర్జన్మ నవిద్యతే'

[illegible]

